TGTEL/26/A5513

# వార్త దీపిక

ప్రచురణ : హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక: 56 | 03 గురువారం సెప్టెంబర్ 2026 | వెల: 02

## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్2వార్త దిపీక న్యూస్ :

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.



## ఇన్వెస్ట్ తెలంగాణలో...
# రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

### కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు, ÷ిశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం పేర్కొన్నారు. ...మిగతా 2 లో...

## తెలంగాణ విమానాశ్రయాలను
# త్వరగా పూర్తి చేయండి

### కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 వార్త దిపీక న్యూస్ :

తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు. ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు..దహుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.





## నేపాల్‌లో మళ్లీ వర్షాలు

- ఉప్పొంగుతున్న 3 ప్రధాన నదులు

ఖాట్మాండ్,సెప్టెంబర్2(వార్త దిపీక న్యూస్ :

నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధ వారం ఉదయం 6 గంటల సమ యంలో సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు.

...మిగతా 2 లో...



## వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

- బిఆర్ఎస్‌కు మంత్రి అడ్లూరి సవాల్

హైదరాబాద్,సెప్టెంబర్2వార్త దిపీక న్యూస్ :

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు.



## నాపై చర్యలు తీసుకునే ముందు
# రేవంత్ సంగతి చూడండి

- పదేళ్ళు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు
- రెడ్లకో న్యాయం..బిసిలకో న్యాయమా
- ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో కొండా సురేఖ భేటీ
- మీడియా ముందు సంచల వ్యాఖ్యలు

02

## డీఎంకే హయాంలోని
# ఆ కేసులన్నీ వాపస్

- రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం
- గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు
- సిప్‌కాట్, పరందూర్ ఎయిర్‌పోర్ట్ నిరసనకారులకు ఊరట
- ప్రజల్లో విశ్వాసం పెంచేందుకే ఈ నిర్ణయమన్న సీఎం విజయ్
- నీట్, ఎన్‌ఎల్‌సీ నిరసనకారుల కేసులపైనా కొనసాగుతున్న డిమాండ్లు

తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. ...మిగతా 2 లో...




## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన
# ప్రజా రంజకం..

### ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి

- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సామాన్యుల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేశామన్న పొంగులేటి
- రైతు సంక్షేమానికి రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి



02




## కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై
# బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్...

- కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం
- ఎటు చూసినా విధ్వంసం, వికృతం
- జలద్రోహం చేస్తున్న జలగల పాలన
- అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో
- వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు
- సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్

- భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు
- రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే

హైదరాబాద్,సెప్టెంబర్ 2 వార్త దిపీక న్యూస్ :

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది.

TGTEL/26/A5513
వార్త దీపిక

# ఇన్వెస్ట్ తెలంగాణలో... రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. రక్షణ ఎక్స్‌పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కోరారు. హెచ్ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ శాఖ మొత్తం1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు

# నేపాల్‌లో మళ్లీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

లామ్‌జంగ్ జిల్లాలోని మార్శ్యాంగ్డి నదిలో కూడా నీటి మట్టం మంగళవారం అర్ధరాత్రి డేంజర్ మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బుధవారం నాటికి నేపాల్, టిబెట్‌లలో కలిపి మరణాల సంఖ్య 1,130కి పెరిగింది. ఇప్పటి వరకు 1,113 మృతదేహాలకు పోస్ట్‌మార్టం.. చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామన్నారు. గుర్తింపులేని 911 మృతదేహాల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఇప్పటి వరకు 6,541 మందిని రక్షించగా..4,858 మంది గల్లంతయ్యారు. 7,912 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై ఆర్ఎస్ ఛార్జిషీట్...

మొదటిపేజీ తరువాయి

బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదా రుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు మీటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించార న్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని విస్మరించారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించారు.

# వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్ధాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014-18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన

# ప్రజా రంజకం..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# సీపీఆర్‌తో వ్యక్తి ప్రాణాలు కాపాడిన వైద్య దంపతులు

ప్రజాక్రాంతి, మంచిర్యాల :

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలోని గర్మిళ్ల ప్రాంతంలో మల్లేష్ అనే వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా ఆకస్మికంగా గుండెనొప్పి రావడంతో కుప్పకూలిపోయారు అదే సమయంలో ఆయన వెనుక కారులో వస్తున్న వైద్య దంపతులు డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్ డాక్టర్ సునీత వెంటనే స్పందించి సీపీఆర్ చేసి మల్లేష్ ప్రాణాలను కాపాడారు.సకాలంలో స్పందించి నిండు ప్రాణాన్ని నిలబెట్టిన వైద్య దంపతుల మానవత్వం చాలా గొప్పదని అందరు ప్రశంశించారు అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ఎంత కీలకమో సమాజానికి తెలియజేసిన సంఘటనగా ఇది నిలిచింది.ఈ సందర్భంగా వైద్య దంపతులను బీజేపీ కార్పొరేటర్లు ముఖేష్ గౌడ్ కస్తూరి నాగరాజు బోట్ల అనిత--సత్యం అభినందించి ఘనంగా సత్కరించారు.




# డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్

మొదటిపేజీ తరువాయి

2021 మే నుంచి 2026 మధ్య కాలంలో అప్పటి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు. ఆ సమయంలో రైతులు, ఉపాధ్యాయులపై పలు కేసులు నమోదు చేశారని, అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రజల న్యాయమైన డిమాండ్లకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని విజయ్ స్పష్టం చేశారు. కేసుల ఎత్తివేత నిర్ణయం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా, 'నీట్'కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులను ఉపసంహరించుకోవాలని సీపీఐ, ఎన్ఎల్‌సీ ఆందోళనకారులపై కేసులను రద్దు చేయాలని పీఎంకే పార్టీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే, ఈ డిమాండ్లపై టీవీకే ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

వార్త దీపిక న్యూస్ :

స్థానిక కళ్యాణ్ నగర్ లోని అజయ్ డెంటల్ హాస్పిటల్ లో డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 55వ జన్మదినం కేకును కట్ చేసి సీట్ల పంపిణీ నిర్వహించడం జరిగింది జరిగింది అనంతరం డాక్టర్ అజయ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఈరోజు దంత సమస్యలు ఉన్నవారికి ఉచితంగా ట్రీట్మెంట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... చాలా సంవత్సరాలుగా ప్రాంతంలో అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారు ఇక పెద్ద మొత్తంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు కార్పొరేటర్ గట్ల రమేష్, నెల కంటి రాము, ఫ్యాన్స్ కో ఆర్గనైజర్ గాంధీ, రోడ్డ శ్రీనివాస్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసారపు రాకేష్, గుండబోయిన అర్జున్ కుమార్, గుండబోయిన అజయ్ కుమార్, మెరిమిడి రాకేష్, ప్రశాంత్, సంజయ్, సంతోష్, అంజి, వినయ్, వెంకటేష్, కృష్ణ, దాముక పవన్, దినేష్, తదితరులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

## ఎయిర్ మార్షల్‌గా విశేష సేవలు అందించిన అనుభవం

వార్త దీపిక న్యూస్ ::

అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్టర్న్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరైయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

# నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

మొదటిపేజీ తరువాయి

వార్త దీపిక న్యూస్ :

నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్థం ఏటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు. సాధ్యమైనంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

# గ్రామ సభలో ఇంకుడు గుంతలపై అవగాహన..!

**మునిపల్లి, సెప్టెంబర్ 2, వార్త దీపిక న్యూస్ :**

మండల పరిధిలోని బోడిశెట్టిపల్లి గ్రామంలో విబిజీ రాంజీ ప్రోగ్రాంలో భాగంగా మొదటి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ పోటిగారి మల్లేశ్వరి ఉప సర్పంచ్ కుమ్మరి బస్వరాజ్ సెక్రటరీ శ్వేత ఫీల్డ్ టి ఏ మైబు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఇండివిజల్ వర్క్స్ గ్రూప్ వర్క్స్ గురించి వివరించి చెప్పారు ఫారం ఫండ్స్ ఇంకుడు గుంతలు డ్రైవర్ ఎంట్రెన్స్ అనేక పనుల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బాబర్ కూడా పనుల గురించి వివరించారు అలాగే గ్రామ పెద్దలు పాల్గొన్నారు




# ప్రజల దేవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి.

**వార్త దీపిక న్యూస్ :**

పేద ప్రజల దేవుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎస్ అన్వర్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సయిాద్ అన్వర్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన 108 ,ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, రొంపి కుంట సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్,నాయకులు కిషన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజు, రఫిక్, అంబిరి శ్రీనివాస్ పటేల్, కుందారపు బాపన్న, అలవేన వేణు,పంజా సాయిరాం గౌడ్, బంగారు మహేష్, శివశంకర్ రాజయ్య చాట్ల రాయమల్లు, మల్యాల మహేష్, దాసరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ తాండూర్‌లో శారీరక విద్యా ఉపాధ్యాయురాలి పోస్టు ఖాళీ

## అర్హత కలిగిన మహిళా అభ్యర్థులకు అవకాశం.. 3 నుంచి 5 వరకు దరఖాస్తుల స్వీకరణ

**వార్త దీపిక న్యూస్ :**

తాండూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శారీరక విద్యా ఉపాధ్యాయురాలి అతిథి పోస్టు ఖాళీగా ఉందని పాఠశాల ప్రత్యేక అధికారిణి జె.కవిత తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేసేందుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.సంబంధిత విద్యా అర్హతలతో పాటు శారీరక విద్యకు సంబంధించిన అర్హతలు కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రత్యేక అధికారిణి జె.కవిత తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు తమ దరఖాస్తులను తాండూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సమర్పించాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో తాండూర్ మండలానికి చెందిన మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జె.కవిత వెల్లడించారు. నిర్ణీత గడువులోగా అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు విద్యతో పాటు క్రీడలు, శారీరక దారుఢ్యానికి ప్రాధాన్యత కల్పించే ఉద్దేశంతో శారీరక విద్యా ఉపాధ్యాయురాలి పోస్టు భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేక అధికారిణి, కేజీబీవీ తాండూర్ జె.కవిత తెలిపారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

## దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**వార్త దీపిక న్యూస్ :**

దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని తాండూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేశారని, పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమానికి అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తుచేశారు. ప్రజల హృదయాల్లో వైఎస్సార్‌కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డి. ఈసా, ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెట్టిన విష్ణు కళ్యాణ్,5వ వార్డు సభ్యులు పుల్గం శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూరంశెట్టి అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, అబ్దుల్ మోసిఫ్, నవీన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షురాలు తాహెరా బేగం తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.

# అనవసరంగా అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ అసాంఘిక

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారే లక్ష్యంగా 'ఆపరేషన్ చబుత్రా'

**వార్త దీపిక న్యూస్ :**

ఖని 1 టౌన్, రామగుండం సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు గంజాయి స్పాట్లు, బెల్ట్ షాపులు, అసాంఘిక కార్యకలాపాల కేంద్రాలపై ప్రత్యేక నిఘా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్,ఎన్టీపీసీ, రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, కృష్ణకుమార్ ఆధ్వర్యం లో 'ఆపరేషన్ చబుత్రా' నిర్వహించా రు.పోలీస్ అధికారులు, సిబ్బంది బైక్‌లపై పెట్రోలింగ్ నిర్వహిస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు,వీధులు, రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని, మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై తిరుగుతు న్న యువకులను, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 30 మంది యువకు లను,వారి ద్విచక్ర వాహనాలను అదుపు లోకి తీసుకున్నారు. పట్టుబడిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిం చారు. వారిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేసి,కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పెట్రోలింగ్,నైట్ చెకింగ్ నిర్వహించినట్లు ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు, రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.గంజాయి వినియోగం లేదా విక్రయానికి అవకాశం ఉన్న ప్రాంతాలు,బెల్ట్ షాపులు,ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కొంతమందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు,రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రజల భద్రత ,సౌకర్యం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని అన్నారు .ప్రజలు కూడా పోలీసులకు సహకరి స్తూ, ఎక్కడైనా



అసాంఘిక కార్యకలాపా లు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచి ంచారు.ప్రజలు రాత్రి,పగలు అనే తేడా లేకుండా స్వేచ్ఛాయుతమైన, ప్రశాంత మైన వాతావరణంలో జీవించేలా నిరంత రం పెట్రోలింగ్,తనిఖీలు నిర్వహిస్తూ పటిష్టమైన పోలీసింగ్ అందిస్తామని తెలిపారు .యువత అవసరం లేకున్నా అర్ధరాత్రి దాటిన తర్వాత వీధుల్లో తిరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ లేదా గుంపులుగా తిరుగుతూ కనిపిస్తే వారిని అదుపులోకి తీసుకుని, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి, రాత్రి వేళల్లో అనవసరంగా బయటకు వెళ్లకుండా చూడాలని సూచించారు. యువత చెడు మార్గాలకు వెళ్లకుండా ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ఏసీపీ సూచించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి వేళల్లో బయట తిరగడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.ఆపరేషన్ చబుత్రా'లో పట్టుబడిన వారి వాహనాలను స్వాధీనం చేసుకుని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఏసీపీ తెలిపారు.ఈ ఆపరేషన్ చబుత్రా లో గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎస్ఐలు మనోహర్, రామగుండం ఎస్ఐ సంధ్య,అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి తో పాటు పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పాలనను ప్రతిపక్షాలు సైతం మెచ్చుకున్నాయి

## ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్ఆర్: రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**వార్త దీపిక న్యూస్ :**

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యార్థి నాయ కుడు మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సాగిందన్నారు. ఆయన పరిపాలనను ప్రతిపక్ష నాయకులు సైతం మెచ్చుకునే స్థాయిలో వైఎస్ఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు .ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఎంతోమంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుకునే అవకాశం కల్పించారని తెలిపారు. అలాగే జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ రైతుల పొలాలకు నీరు అందించేందుకు కృషి చేసిన రైతు పక్షపాతి వైఎస్ఆర్ అని కొనియాడారు.వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఆయన తీసుకున్న ప్రజా అనుకూల నిర్ణయాలు నేటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. పేదలు, రైతులు, విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే వైఎస్ఆర్ పాలన లక్ష్యంగా ఉండేదని పేర్కొన్నారు .రామగుండం పట్టణంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఒక ఖాళీ స్థలాన్ని చూపించాలని నగర మేయర్ మహంకాళి స్వామి ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు. వైఎస్ఆర్ జ్ఞాపకార్థం రామగుండంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, విద్యార్థి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్.




**వార్త దీపిక న్యూస్ :**

గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులతో పాటు సివిల్, స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లతో కలిసి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులా పూర్తి చేయాల్సిన పనులకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలు, టైమ్‌లైన్ రూపొంది ంచుకొని, వాటి ప్రకారం పనుల పురో గతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. దేవాలయ నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దేవాలయ నిర్మాణంలో నాణ్యమైన కృష్ణ శిలలను తెప్పించి అవసరమైన కార్వింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారాగించాలని, సివిల్ నిర్మాణ పనులను కూడా సమాంతరంగా వేగవంతం చేయాలని సూచించారు. పురాతన నిర్మాణాల పరిరక్షణకు ప్రాధా న్యతనిస్తూ పునర్నిర్మాణ పనులు చేపట్టా లని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ నాణ్యత, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పనిని పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులు, కాంట్రాక్టర్లు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ రమేష్, పీఆర్ ఈఈ విద్యాసాగర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, దేవాలయ ఈఓ మహేష్, సివిల్, స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984